**కథ**

''మా ఇంటర్‌కాస్ట్ మేరేజండీ. షి ఈజె హరిజన్ అండ్ ఐయామె నాయుడు'' అని తన భర్త రంగస్వామినాయుడు తన ఆఫీసర్ రికి తమ పెళ్లయిన కొత్తల్లో పరిచయం చేసినప్పుడు సువర్ణ అంతగా స్తించుకోలేదు. పైగా గర్వపడింది కూడా, వర్ణాంతర వివాహం చేసుకున్ దుకు- అదీ హరిజన పిల్లను పెళ్లి చేసుకున్నందుకు సిగ్గుపడకుండా, హాటంగా, సగర్వంగా చెప్పినందుకు.

# ఏది కారణం?

ఆమె స్కూలు టీచరు. ఎల్‌కెజి, యుకెజి క్లాసులు తీసుకునేది. తన అన్న తుర్ని స్కూల్లో దించి అతను ఆఫీసుకు వెళ్లేవా పాప ప్రోగ్రెసెలా వుందో తెలుసుకునేందుకు అతను సువర్ణ దగ్గరకు వచ్చేవాడు. అలా పరిచ మైంది వాళ్లిద్దరికీ. ఓసారి, ''ఎలా వేగుతున్నార , ఈ చిన్న పిల్లలతో? మా సుషమకు సెలవొస్తే ఇల్లు పీకి పందిరేస్తుంది. దీని ఒక్కదానితోనే మేం ఇంట్లో వేగలేకపోతున్నాం'' అనడిగాడు రంగస్వామి.

సువర్ణ నవ్వింది. ''మేం టీచర్లం కదా! మా దగ్గరంత గోల సుదు. పైగా మేం ఇంట్లో వాళ్లలా రికామీగా వది మ్యం. వాళ్ల దృష్టిని మళ్లిస్తాం మా వైపు, చదు వైపు'' అంది.

రంగస్వామి ఆమె మాటల్ని వినలేద ఆమె నవ్వుతుంటే ముఖకవళికలు పూలరేకుల విచ్చుకుంటే ఆ అందంలో స్నాతుడయాడు.

ఆ పరిచయం ప్రేమకూ, ఆ తరువా పెళ్లికీ దారి తీసింది.

''నువ్వు దళితుల అమ్మాయిని చేసుకుంటే మీ వాళ్లు అభ్యంతర పెట్టరా?'' అ గింది సువర్ణ.

''ఎవరు అభ్యంతర పెట్టినా నేను లెక్క చేయను. మనం ఏ కులంలో పుట్టామో నకు తెల్సా? బర్త్ ఈజేన్ ఏక్సిడెంట్, కులాలు తేనే సమసమాజం వస్తుంది'' అన్నాడు.

''మా అమ్మాయిని పెళ్లి చేసుక యే ముందు మరోసారి ఆలోచించుకో బాబూ! ంద రపడి నిర్ణయాలు తీసుకుని ఆ తరువాత చ్చాత్తాపపడితే ప్రయోజనం వుండదు'' అన్నాడు సువర్ణ తండ్రి కృష్ణయ్య. ఆయన ప్రభుత్వాసు త్రిలో మినిస్టీరియల్ స్టాఫ్ సూపరింటెండెంట్‌గా చేసేవాడు. మూరెడుపోయి బారెడు వెనక్కు వచ్చే తత్త్వం కాదు ఆయనది. స్వాతంత్ర్ యమ కాలంలో విద్యావంతులయిన దళితుల దటి తరానికి చెందినవాడు ఆయన. దళితుడు ాడా సామాజిక ఉపరితలంలోకి రావటం సహించలేని అగ్రవర్ణాల అహంకారాన్ని ఆయన చవి చూశాడు. అందుకాయన వాళ్లపై కోపగించుకోలేదు. మత్సరాన్ని పెంచుకోలేదు. ఆచితూచి అడుగేయటం నేర్చుకున్నాడు.

''ఆలోచించుకోవాల్సింది ఏం లేదండీ. ఆదర్శంతో ముందుకడుగేయ చూసే యువతను మా నాన్న అమ్మలాగా మీరూ నిరుత్సాహపర్చటం బాగాలేదు'' అన్నాడు రంగస్వామి ఆవేశంతో.

''ఆదర్శాలు కాదనటం లేదు. అవి జీవితాంతం వుంటే మంచిదే. బతుకులో ఎదురుదెబ్బలు తగిలినప్పుడు ఓర్చుకోలేక పారిపోయే ప్రయత్నం చేస్తారేమోననే ఇంతగా చెప్పేది''

అలా సువర్ణ తల్లిదండ్రులు వివాహానికి సుముఖత వ్యక్తం చేసినా, రంగస్వామి తల్లిదండ్రులూ, అన్నా అభ్యంతరం చెప్పారు. అయితే, వాళ్ల మాటలను అతను లెక్క చేయలేదు. రిజిస్టరు మారేజి చేసుకుని ఇంటికి వచ్చినప్పుడు, ''నువ్వు నా ఇంట్లో చెడబుట్టావు. నేను ఈ అస్పృశ్యుల పిల్లను నా కోడలుగా అంగీకరించను. మీరు వెళ్లండి. మళ్లీ ఎప్పుడూ నా ఇంటి గడప తొక్కవద్దు'' అని రాజయ్యనాయుడు కోపంగా, నిర్మొహమాటంగా చెప్పినప్పుడు సువర్ణ ఆయన్ని అసహ్యించుకున్నది.

అతని తల్లి, ''ఏం పని చేశావురా? కనిపెంచి పెద్ద చేసిన తల్లిదండ్రుల మాటలను నువ్వు పెడచెవిన పెడ్తావని ఎప్పుడూ అనుకోలేదు'' అని రోదించినప్పుడు, అగ్రవర్ణపు దురహంకారం అలా కన్నీళ్లుగా కరిగిపోతున్నప్పుడు ఆమె మనసుకో రకమైన తృప్తి లభించింది.

కానీ ఆ తర్వాత కానీ ఆమెకర్థం కాలేదు. వాళ్లను తప్పు పట్టడంలో తాను పొరపాటు చేశానని ఆమె గ్రహించింది. వాళ్లకు తన కులం హీనకులమన్న అభిప్రాయం వుంది. అందుకే నిర్మొహమాటంగా అలా తన ఎదుటే ప్రవర్తించారు. మనసులో ఓ అభిప్రాయం వుంచుకుని బయటికొకటి చెప్పలేదు. అలాంటి మనుషులను అర్థం చేసుకోవడం తేలిక. తనేదో గొప్ప పని చేశాననీ, తనను పెళ్లి చేసుకుని ఉద్ధరించానన్న భావన భర్తలో వున్నదనీ సువర్ణ త్వరలోనే గ్రహించగలిగింది.

అతని తల్లిదండ్రులలా ఇంటి నుంచి వెళ్లగొట్టాక సువర్ణ ఇంటికి వచ్చారు వాళ్లు. ఆమె తల్లిదండ్రులు నూతన దంపతులను హృదయపూర్వకంగా తమ ఇంటికి ఆహ్వానించారు.

''మాకున్నది ఒక్కతే కూతురు. మీరూ మాతోటే వుండొచ్చు.'' అన్నాడు కృష్ణయ్య.

''పర్మెనెంటుగా కుదరదులెండి. మాకు వేరే ఇల్లు అద్దెకు దొరికేదాకా మీ ఇంట్లోనే వుంటాం'' అన్నాడు రంగస్వామి.

''అల్లుణ్ని ఇల్లరికం తెచ్చుకున్నామని మేం భావించం. మీ దాంపత్య వ్యవహారాల్లోనూ మేం పట్టించుకోం. మీరు మా ఇంట్లో వున్నా వేరే ఇంట్లో వున్నట్టే భావించవచ్చు'' అన్నాడు కృష్ణయ్య.

''అలా కాదులెండి. అగ్రవర్ణ వర్గాల నుంచి మీరెలాంటి అవమానాలకూ, అవహేళనలకూ తల వొగ్గాల్సి వచ్చిందో అలాంటివి సహించే ఓర్పు మాకు లేదు. ఇక్కడ వుంటే అవి తప్పవు. వేరుగా వుండటమే అందరికీ శ్రేయస్కరం''

అందుకు కృష్ణయ్య జవాబివ్వలేదు కానీ సువర్ణకు గుండెల్లో కెలికినట్టయింది.

''అంటే నీ అగ్రవర్ణపు దురహంకారం నీకింకా పోలేదు. మా అమ్మావాళ్లు ఆ మాటన్నారని కోపమెందుకూ?'' అంది ఆమె.

''నాకు దురహంకారం వుంటే మన పెళ్లయ్యేది కాదు. ఆదర్శాలున్నా ఏది ఆచరణాత్మకమో దాన్ని పాటించక తప్పదు''

ఇంకేదో సువర్ణ మాట్లాడబోతుంటే కృష్ణయ్య ఆమెను వారించాడు. ''మాటకు మాట తెగులు. వాదనల వల్ల విషయం నిగ్గుదేలదు కానీ ఆవేశకావేషాలు మాత్రం వస్తాయి. మీరు వాదించుకోవద్దు. ఇద్దరూ కొంత ఎడ్జెస్టు అవటానికి ప్రయత్నించాలి'' అన్నాడు.

నూతన దంపతుల మొదటి రాత్రినే ఆమెను దగ్గరకు తీసుకుంటూ-''ఇంటర్‌కాస్ట్ మారేజి చేసుకుంటే ప్రభుత్వం ఏదో రాయితీనిస్తుందని విన్నాను. ఎవడూ, మన్ని పట్టించుకున్నవాడే లేడు'' అన్నాడు రంగస్వామి.

''మనమేవో రాయితీలొస్తాయని పెళ్లి చేసుకో

లేదు. మన కోసం-ఒకరికొకరు కోసం చేస్తుకున్నాం'' అంది సువర్ణ.

''కాదంటల్లా. ఊరికే వస్తే అనుభవించ టానికి చేదా?''

''ఊరికే వస్తుందని ఎగరేసుకుపోవచూ డడం మంచిది కాదు. అవసరం లేకపోతే, ఎవరిచ్చినా కాఫీనే కాదు-మంచినీళ్లు కూడా తాగనని మా నాన్న అంటాడు''

''మీ నాన్న గొప్ప చెప్పుకుంటూనే ఈ రాత్రి గడిపేద్దామా?'' అన్నాడతను ఆమెను ముద్దు పెట్టుకుంటూ.

''లేదు. నీ గొప్పలే చెప్పు వింటాను''

''మాటలొద్దు. చేతలే బావుంటాయి''

ఆమె స్కూలు నుంచి, అతను ఆఫీసు నుంచి వచ్చాక దంపతులు అద్దె ఇంటి కోసం వెదుకులాట ప్రారంభించారు. కులం సంగతి ఇంటి వాళ్లు ప్రస్తావించక ముందే అతను చెప్పేవాడు తను నాయుడనీ, ఆమె హరిజ ననీ. అందువల్ల వాళ్లకు చాలా చోట్ల ఇల్లు దొరక్కుండా పోయింది. అలా ఓ రెండు మూడు ఇళ్లు చూశాక, విసుగొచ్చి, ''మనం వెళ్లిన ప్రతి ఇంటి యజమానికీ, అతనడగక పోయినా మన కులాల సంగతి చెప్పాలా?'' అని అడిగింది సువర్ణ.

''ఏదయినా దాచుకోవడం అంటే నాకిష్ట ముండదు. ముందే చెప్తే, వాళ్లకిష్టముంటే ఇల్లు అద్దెకిస్తారు. లేకుంటే లేదు. కానీ ఇంట్లో చేరాక మన కులాల సంగతి తెలిసి ఇల్లు ఖాళీ చేయమంటే కష్టం కదా! అందుకే చెప్పాను'' అన్నాడతను.

రంగస్వామి మాటల్లో హేతువు లేకపో లేదు. అలాగని అతని మాటలు పూర్తిగా హేతుబద్ధమనీ నమ్మబుద్ధి కాలేదు సువర్ణకు. తన జాత్యహంకారం చూపిస్తున్నాడో, త కులపు న్యూనతను వెళ్లగక్కుతున్నాడ అర్థం కాలేదు ఆమెకు.

అలా వెతగ్గా వెతగ్గా ఓ క్రిస్టియన్ల ఇంట ఓ పోర్షను అద్దెకు దొరికింది వాళ్లకు. ఇం యజమాని పేరు క్రిస్టోఫర్. ఆయన ఇ చూపించాక రంగస్వామి పాతపాటే వినిపి చాడు. ''నా పేరు రంగస్వామినాయుడు. కులమేదో పేరులోనే వుంది. భార్య-సువర్ణ. ఆమె హరిజన్. మాది వర్ణ తర వివాహం. మీకు ఎలాంటి అభ్యంతరవ లేక పోతే మేం మీ ఇంట్లో అద్దెకు దిగుతాం''

''మాకు ఎలాంటి అభ్యంతరమూ లేద నిజా నికి మేమూ కన్వర్టెడ్ క్రిస్టియన్సుమి. మే క్రైస్తవ మతం పుచ్చుకోక ముందు మమ్మల్నీ హరి జనులనే పిల్చేవాళ్లు. ఐ హేట్ దట్ వర్డ్. అదేదో మ వెలి



వేసినట్టు చూపే మాట. మేమసలు హిందువులం కాదు. నాలుగు వర్ణాల్లో మాకు స్థానం లేదు. పంచములని మమ్మల్ని వాళ్లల్లో కలుపుకో చూశారు. గాంధీ కూడా హరిజనులని పేరెట్టి అదే పని చేయబో

**కాకాని చక్రపాణి**

యాడు. నిజానికి మత రహితమైన వాళ్లం మేం. కనుక ఏ మతంలో విశ్వాసముంటే ఆ మతంలో చేరొచ్చు మేం. కులాల భేదాలు లేని క్రైస్తవం, బౌద్ధంలలో దేంట్లో చేరినా మంచిదే'' అన్నాడాయన పెద్ద ఉపన్యాస మిస్తూ.

''కులరహితంగా వుండ ప్రయత్నిస్తాను నేను. అలాగే ఎవరైనా మతరహితంగాను వుండచ్చేమో'' అన్నాడు రంగస్వామినాయుడు.

''మా విషయంలో మాత్రం అలాంటి స్థితి ప్రమాదకరం. ఈ అగ్రవర్ణాలవాళ్లు మమ్మల్నీ హిందువులను చేసేస్తారు కానీ పంచముల స్థాయికి మించి మాత్రం ఎదగనివ్వరు''

''నాకు కులం లేదు కానీ ఒక విషయం మాత్రం చెప్పక తప్పదు. కులాల అంతరాలు సృజించిన బాపన వర్ణానిదే తప్పంతా. అందుకు మిగతా అగ్రవర్ణాల వారిని తప్పు పట్టటం ఎంతవ రకు సమంజసమంటారు?''

ఇప్పటిదాకా భర్త వాదన ధోరణి విన్న సువర్ణకు

మంట పుట్టింది. నిజానికిప్పుడతనన్న మా
ఏం లేదు. అతని జాత్యహంకారం అప్రచ్ఛన్న
వెల్లడవటం పెళ్లయినప్పటి నుంచి జరుగు
వుంది. తామిద్దరూ ఒకళ్లంటే ఒకళ్లు ఇష్టపడ
హాయిగా కాపురం చేసుకోటానికి కులాలు
రాలేదు. కులం లేదంటూనే కులపు అప
రాన్ని వ్యక్తీకరించే మనిషి తన భర్త అని
య్యాక ఆమె అతని ధోరణిని సహించలే
యింది.

అందుకే, ''మీ బ్రాహ్మణేతర అగ్రకు
పాపం కూడా బ్రాహ్మణ వర్గానికి అం
ట్టక-నిజానికి వాళ్లంత పిరికివాళ్లు మరె
లేరు. వాళ్లేం రాజ్యాలు చేయలేదు. దేశాలు
లేదు. రాజ్యాలు చేసిన వాళ్లు మీరు. మీ వె
ఇంటరెస్ట్‌లని కాపాడుకోటం కోసం వాళ్లనీ, స
జంలో వాళ్లకున్న పలుకుబడినీ మీరూ వా
న్నారు. తిలాపాపం తలా పిడికెడని చేసిన పాపె
అందరూ బాధ్యులే'' అంది సువర్ణ.

''చూశారా, మా ఆవిడ 'మీరు, మీ
అంటూ నన్ను అగ్ర కులస్థులతో చేర్చి మా
డుతూ వుంటుంది. నాకు కులం లేదని మె
కున్నా వినదు. కులాలు వున్నవాడినయితే
తనని కట్టుకుంటానా మీరు చెప్పండి'' అన్నా
రంగస్వామి.

''నిజమే. మంచి ఆశయాలున్న యువక
మీరు. మీలాంటి వాళ్లు సమాజంలో మరి కొ
మంది వుంటే అంబేద్కర్ కలలుకన్న కులర
సమాజం అవతరించటం ఎంతో కాలం పట్టద
అన్నాడు క్రిస్టోఫర్.

రంగస్వామి, సువర్ణ అద్దె పోర్షనులో దిగిన
రోజులకు ఓ ఆదివారం నూతన దంపతు
డిన్నర్ పార్టీకి పిలిచారు ఇంటివారు. చికెన్, మ
లతో వంటకాలు ఘుమఘుమలాడుతున్నాయి.

''సుగుణా క్రిస్టోఫర్‌గారూ! మీ వంట అ
తంగా వుంది. మా ఆవిడ చేసే కూరగాయ
ఇగుర్లూ, బాపన పప్పుతో తినలేక ఛస్తున్నాన
నమ్మండి'' అన్నాడు రంగస్వామి భోజనం చేస

''ఏం సువర్ణా మాంసం కూరలు చెయ్యవా?'' అనడిగిందామె.

''నేను నీచు తిననని నీకు చెప్పాను. నీకు కావాలంటే చేసి పెట్టనన లేదు నేను'' అంది సువర్ణ మొహం ముడుస్తూ.

''చూశారా చోద్యం. ఆవిడ తినకుండా నేనెలా తింటాను? మాది ఆదర్శ వర్ణాంతర వివాహం. భార్య తిననిది భర్త తినటం సరైన పని కాదు''

''ఎవరి తిండి వాళ్లు తింటారు. తినే తిండికి ఆదర్శం అంటగట్టద్దు'' అంది సువర్ణ.

''నువ్వెందుకు నీచు తినవమ్మా. మీ పేరెంట్స్ తినరా?'' అనడిగాడు క్రిస్టోఫర్.

''వాళ్లు తింటారు. నాకే ఇష్టముండదు. నేను తినను'' అంది సువర్ణ.

''సమాజంలో పైకి ఎదగాలనే ప్రయత్నంలో భాగంగా మనకు తెలియకుండానే పై వర్ణాల అలవాట్లను మనవి చేసుకునే ప్రయత్నం చేస్తాం. అందులోని ఓ అంశమే నీచు తినకుండా మానేయటం'' అన్నారు క్రిస్టోఫర్.

''అవును. బ్రాహ్మణినైపోదామనుకుంటోంది మా ఆవిడ'' అన్నాడు రంగస్వామి.

''నాయుడిగారి దొరసాని దాకా కూడా ఎదగనిచ్చేట్టు లేవు నువ్వు. ఇంకా ఆపైకి ఎదగనిస్తావా?'' అంది సువర్ణ నీరసంగా.

''నువ్వు అంతకు పైకి ఎదగాలన్నా వాళ్లు నిన్ను కలుపుకోరులే. అందరూ నాలా వుండరు'' అన్నాడు రంగస్వామి నాయుడు.

''ఆ మాట మాత్రం నిజం'' అంది సువర్ణ.

క్రితం రాత్రి భర్తతో జరిగిన వాగ్వాదం ఆమె ఇంకా మరచిపోలేదు. ఆమె ఉద్యోగంలో చేరినప్పటి నుంచి తల్లికీ తండ్రికీ వాళ్ల పుట్టిన రోజున బట్టలు కొనేది. ఆ అలవాటు ప్రకారం తండ్రి పుట్టినరోజు దగ్గరపడుతుండడంతో, జీతం రాగానే షాపుకి వెళ్లి తండ్రికీ, తల్లికీ బట్టలు తీసుకుంది ఆమె. సుమారుగా పదిహేను వందల రూపాయల దాకా ఖర్చయింది. సాయంత్రం ఇంటికి రాగానే రంగస్వామి భార్యను ''జీతం వచ్చిందా?'' అని అడిగాడు.

'వచ్చింద'ని చెప్పి ఆమె అతని చేతిలో రెండు వేల ఐదొందలు పెట్టింది.

''ఇంతేనా? నీ జీతం నాలుగువేలని చెప్పావు?'' అడిగాడతను.

''అవును. రేపు ఏడో తారీకు మా నాన్న పుట్టినరోజు. మా అమ్మకీ, నాన్నకీ బట్టలు కొన్నాను'' అంది ఆమె.

''అందుకు పదిహేను వందలయిందా? చూసి ఖర్చుపెట్టుకోవాలి. మనమేం ధనవంతులం కాదు. అయినా మీ నాన్న పుట్టినరోజయితే, మీ అమ్మకు కూడా బట్టలు కొనటమెందుకూ?''

''నేనట్లా వాళ్లను విడివిడిగా చూడను. ఎవరి పుట్టినరోజొచ్చినా ఇద్దరికీ బట్టలు పెడతాను''

''చూడను అంటే కుదర్దు. చూడడం నేర్చుకోవాలి. ఓ వర్గం అణగారిపోయిన జీవితం గడిపిందంటే అందుకు ఒక కారణం మనీ మానేజిమెంటు తెలియకపోవటమే''

''నేను మా వాళ్లకు బట్టలు కొన్నందుకు నువ్వు విషయాలు సాధారణీకరణం చెయ్యక్కర్లా'' అంది సువర్ణ కోపంగా.

''చరిత్ర చెప్తున్న సత్యం అది. అందుకు నీకు కోపం ఎందుకు?''

''చరిత్రేం చెప్తోందో నీకు సరిగ్గా తెలిస్తే ఆ మాటనవు''

''నాకు-మాకు తెలియదా, నిన్న మొన్న కన్ను తెరిచిన మీకు-నీకు తెలిసినంత?''

''నాకు-మాకు మనుషుల ఆత్మీయతలు తెలుసు. మనసులు తెలుసు. మీలా-నీలా అన్నింటిని డబ్బుతో కొలవటం తెలియదు''

ఆ మాటలతో కోపం వచ్చింది రంగస్వామికి.

''అందుకే మిమ్మల్ని అస్పృశ్యులని ఊర్కే అనలా''

''నువ్వు నీ కులాన్నీ, నా కులాన్నీ ఎప్పుడూ మర్చిపోవు. మనం పెళ్లి చేసుకుని పొరపాటు చేశాం''

''నీ సామాజిక స్థాయి పెంచాను. అది నీకు చేదయిపోయిందా?''

''అది నువ్వు కలిగించిందేమీ కాదు. గాంధీ, అంబేద్కర్ లాంటి మహానుభావులు కలిగించారు. భారత రాజ్యాంగం కలిగించింది. నిన్ను చేసుకోకపోయినా నా సామాజిక స్థాయి పెరక్కపోలేదు. పై వాళ్లంటే నీకు ద్వేషం. కింది వాళ్లంటే చిన్న చూపు. కులతత్వం నీలో పోలేదు''

''నాకు కులతత్వం అంటగట్టిన నీకు జన్మలో నిష్కృతి లేదు''

''నువ్వు ఇవ్వగలిగే నిష్కృతి నాకక్కర్లేదు''

ఓసారి-

''ఇవాళ మా వాళ్లింటికి వెళ్లాను'' అన్నాడు రంగస్వామి.

''చెపితే నేనూ వచ్చేదాన్నిగా'' అంది సువర్ణ.

''వాళ్ల కోపాలేమయినా తగ్గాయో లేదో తెలుసుకుందామని వెళ్లాను. పరిస్థితి తెలుసుకోకుండా నిన్ను వెంటపెట్టుకుని వెళితే రాద్ధాంతం చెయ్యరూ? అందుకే, ఒక్కణ్ణే వెళ్లాను.



మా అమ్మ నన్ను చూసి ఏడ్చింది. ఏమైంద: అలా ఏడుస్తున్నావు? అనడిగాను. అందుకు జ: బివ్వ కుండా, 'నువ్వేం చూసి ఆ పిల్లని పెళ్లి చేస న్నా వురా, రంగా' అనడిగింది అమ్మ. 'సువర్ణ ' గా వుంటుంది. ఎంత చక్కగా నవ్వుతుం సుకు న్నావ్! నువ్వామెను సరిగ్గా గమనించ దు' అన్నాను. 'చక్కనిదేనేమో, చక్కదనం కోస ంతిం టామా? కులం గోత్రం చూసుకోనక్క ల్లా?' అంది. 'కులాల పట్టింపులు నాకు లేవు. దుకే మా పరిచయమైన చాలా కాలం దాకా ఆ కుల మేదో నేను తెలుసుకోలేదు' అన్నాను''

''తెలుసుకునేటప్పటికి చాలా ఆలస్య ంది కదూ?'' అంది సువర్ణ అతన్ని పూర్తిచే నివ్వ కుండా.

''పోనీలే అలాగే అనుకో. అంతలో మ ాన్న వచ్చాడు బయటనుంచి. నన్ను చూసి కో ంగా, 'ఎందుకొచ్చావురా?' అన్నారు. 'మిమ్మల్ని ూసి వెళ్దామని వచ్చాను' అన్నాను. 'అంత అభి ానం కూడానా? ఆస్తిలో వాటా ఇస్తే పట్టుకుపో మని వచ్చి వుంటావు?' అన్నారు. ఆయన ఆ ాటక న్నాక నాకూ కోపం వచ్చింది. 'అవును. దుకే వచ్చాను' అన్నాను. 'పో వెధవా! ఫో. నా స్తిలో నీకు దమ్మిడీ కూడా రాదు. ఇదం నా స్వార్జితం' అన్నారు. 'చూస్తా. నాకు న్యా ంగా రావల్సిన ఆస్తి ఎలా రాకుండా చేస్తారో లేచి వచ్చేశాను. మా ముసలాడికి వళ్ళు పొగ ఆస్తి అహంకారం, కులపు అహంకారం. ఆ మ లాడి తలబద్దలుకొట్టయినా నా వాటా నేను సంప ంచు కుంటాను' అన్నాడు రంగస్వామి, ఆ ఘట నను మళ్ళీ ఊహించుకుంటూ తిరిగి ఆవేశ తెచ్చు కుంటూ.

''వాళ్ళు నీకు ఆస్తి ఇవ్వలేదని ఎంద ుకో వాలి! కులం, చదువు, హోదా, డబ్బు, ందం, సమాజంలో గౌరవం అన్నీ ఆస్తులే క ! పై కులంలో పుట్టటం వల్ల తనందరికన్నా ున్నా డన్న భావన. కింది కులాలపై చులకన భ న, ఆ కులంలో పుట్టటం వల్ల సమాజం ఇచ్చే గౌరవం-ఇది వాళ్ళిచ్చిందే కదా! అం -అది మాత్రం మనం సంపాదించుకున్నామా? మనకు తల్లిదండ్రుల నుంచి వచ్చిందే. చదువు-సమాజం కల్పించే అవకాశాల వల్లే చదువు అబ్బుతుంది. చదువు నేర్చుకునే తెలివితేటలు మనకు వుండాలనుకో. అయితే, అవకాశాలు మనం సంపాదించినవి కాదు కదా! చదువును బట్టి, ఉద్యోగం, హోదా వస్తాయి. హోదానుబట్టి డబ్బు వస్తుంది. వీటన్నిటిని బట్టి సమాజంలో గౌరవం లభిస్తుంది. వీటిల్లో నీ సొంతమేది?'' అంది సువర్ణ అతన్ని అనునయించటానికన్నట్లు.

''ఈ తిక్కవాదనలే వద్దు. ఆస్తిఅంటే ఏమిటి? క్రయ విక్రయాలకు అనువైనది ఆస్తి. నువ్వు చెప్పిన మిగతావన్నీ ఆస్తి కిందకు రావు''

''పోన్లే నాది తిక్కవాదనే అనుకో. పెంచి పెద్ద చేసిన వాళ్ళ మాట నువ్వు వినలేదు. కొడుకు తమ స్వంతం అనుకుంటున్న తల్లిదండ్రులకు అందుకు కోపం రాదా! ఆ కోపాన్ని ఇలా వెళ్ళగక్కారు ఆయన. అయినా, ఒకళ్ళు ఇచ్చే ఆస్తి మనకెందుకూ? మనం సంపాదించుకోలేమా?''

''నీకు తెలిసేవాదు. నువ్వు నోర్మూసుకో'' అని లేచి విసురుగా బెడ్‌రూంలోకి వెళ్ళిపోయాడు రంగస్వామి.

రంగస్వామిది తనకు వచ్చిందల్లా చేజిక్కించుకునే తత్వం. తండ్రి ఆస్తి ఇవ్వనన్నాడని ఆయనపై కినుక వహించాడు. వాళ్ళ ఇంటివైపు వెళ్ళటం మానుకున్నాడు. తను తప్ప ఎవరూ కన్పించరతనికి. అందుకే ఓసారి సువర్ణతో అన్నాడు- ''మనకు పిల్లలొద్దు'' అని.

అతని మాటలు విని సువర్ణ ఆశ్చర్యపోయింది. ''ప్రస్తుతానికయితే ఫర్లేదు. కావల్సినప్పుడే కనొచ్చు'' అంది. సంతానకాంక్ష స్త్రీలకు సహజం.

''ప్రస్తుతానికని కాదు. ఎప్పటికీ మనకు పిల్లలు వద్దు'' అన్నాడతను.

''ఎందుకనీ?''

''వాళ్ళని ఏ కులపు పిల్లలని చెప్తాం? నీ కులమా? నా కులమా?''

''మనుషులని చెప్తాం''


''వాళ్ళకు పెళ్ళిళ్ళవటం కష్టం''

''వాళ్ళకిష్టమొచ్చిన వాళ్ళను చేసుకుంటారు''

''అవున్లే. నేను నిన్ను చేసుకోలా? అలా ఎవరో దొరకొచ్చు''

''పెళ్ళి చేసుకుని నన్ను ఉద్ధరించానని నువ్వేం భావించక్కర్లా''

''కులం నువ్వనగానే చెరిగిపోయేదా? శ్రామిక, ధనిక వర్గాలని మార్క్స్ సిద్ధాంతీకరించాడు. అయితే, మన దేశంలో ఇంకా సూక్ష్మవర్గాలున్నాయి-కులాలు, మతాలు. ఈ దేశంలో ఏ మనిషీ మరో మనిషికి సమానం కాదు. అతను ముందుగా ఆ కులస్థుడు, మతస్థుడు. ఆ తర్వాతే అతను మనిషి. అందుకే శ్రామికవర్గాలలో కూడా వర్ణాంతర వివాహాలు సర్వసామాన్యం కాలేకపోయాయి. కమ్యూనిస్టులూ, కులనిర్మూలనా తత్వవేత్తలూ మనిషిని జడ పదార్థంగా భావించి సిద్ధాంతీకరించ ప్రయత్నించారు. అందుకే ఈ సిద్ధాంతాలు ఫెయిలయ్యాయి.''




''మానవ పరిణామ క్రమ చరిత్రలో మనం గతించిందెంత? ఇవాళ నువ్వు ఫెయిలయ్యామన్న సిద్ధాంతాలే రేపు నిజం కావచ్చేమో. ఆర్థిక ప్రాతిపదికకు ఎప్పుడూ ప్రాధాన్యం వుంది. ముందు కాలంలో దాని ప్రాధాన్యం మరింత పెరిగిపోతుంది. అప్పుడు నువ్వనే కులాలు, మతాలని అధిగమించే సర్వసామాన్య స్థితి రావచ్చు.''

''మనకున్నదే కొద్ది బుర్ర. ఇంతగా ఆలోచించి ఉన్నది కాస్తా ఖర్చు చేసుకోకు.''

''నా ఆలోచనలు కూడా నువ్వే చేస్తానంటే నేనెందుకా ప్రయత్నం చేస్తాను?''

''అంటే నేను నిన్ను సుఖపెట్టటం లేదా?''

''బోల్డంత. మనకు పిల్లలుండటం కూడా నన్ను సుఖపెట్టటంలో భాగమే.''

''మనకు పిల్లలొద్దని చెప్పాను. కాంట్రాసెప్టివ్ పిల్స్ వాడుతున్నావా?''

''ప్రస్తుతానికి వాడుతున్నాను. నాకు పిల్లలు కావాలనిపించినప్పుడు మానేస్తాను.''

''నన్ను కాదని నువ్వేం చేయలేవు. నేను ఆపరేషను చేయించుకుంటాను.''

''నీకెందుకింత పట్టుదల? వాళ్ళని కని, పెంచే భారం నాది. ఆ బాధ్యతంతా నేను తీసుకుంటాను. నీకు అణు మాత్రమంత కష్టం కూడా కలగనివ్వను'' అంది సువర్ణ అర్థింపుగా.

''నువ్వు నాకేం చెప్పక్కర్లా. నా మాట కాదని నువ్వు గర్భం ధరించావో-గుర్తుంచుకో. మనం కలిసి వుండం, విడిపోతాం. విడాకులు పుచ్చుకుంటాం'' అన్నాడు రంగస్వామి కోపంగా లేచి వెళ్ళిపోతూ.

''ఇప్పుడు మనం కలిసి వున్నామా?'' అంది సువర్ణ వెళ్ళిపోతున్న భర్తవంక చూస్తూ.

అదెప్పుడో జరుగుతుందని ఆమె అనుమానిస్తూనే వుంది. విడిపోవటమే కనుక సంభవిస్తే తమని వేరు చేసేది కులతత్వమా? మనిషి చిత్తవృత్తా?- ఏది కారణమో తేల్చుకోలేకపోయింది సువర్ణ.

★